అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



•సంపుటి : 4 •సంచిక : 197 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 14 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-


## హరీష్ మాటలు బాధించాయి

# తుమ్మల కంటతడి

**అక్షరవిజేత హైదరాబాద్ :** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంటతడి పెట్టుకున్నారు.సీతారామ ప్రాజెక్ట్ విషయంలో మాజీ మంత్రి, బీఆరెస్స్ కీలక నేత హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకానొక దశలో కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ప్రచారం కోసం బటన్ లు నొక్కే తరహా వ్యక్తి తాను కాదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

అవును... ఖమ్మం జిల్లా క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కంటతడి పెట్టుకున్నారు. సీతారామ ప్రాజెక్ట్ గురించి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆస్తవాలు చెప్పాలనే ఈ ప్రెస్ మీట్ పెట్టినట్లు వెల్లడించారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో తన ఆవేదనను చెప్పదలచున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా భద్రాద్రి శ్రీ రామచంద్రుని దయవల్ల, ఎన్టీఆర్ ఆశీర్వాదంలో వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతుంటే.. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనేది తన సంకల్పం అని అన్నారు. ఈ నేపథ్యంలోనే పోలవరం బ్యాక్ వాటర్ ఆధారంగా దుమ్ముగూడెం ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ చేపట్టాలని నాడు వైఎస్సార్ ని కోరినట్లు తెలిపారు.

అయితే వైఎస్సార్ అకాల మరణం తర్వాత ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ లు పూర్తవ్వలేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ కోసమే కేసీఆర్ పిలుపు మేరకు నాడు టీఆరెస్స్ లో చేరినట్లు చెప్పిన తుమ్మల... కేసీఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం పంప్ హౌస్ లు మాత్రమే నిర్ణాం చేశారని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ లో చేరినట్లు చెప్పారు.

భద్రాచలం పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డికి సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. పాలేరు కరువుకు శాస్వత పరిష్కారంగా భక్త రామదాసు లిఫ్ట్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. తాను నిర్మాణం చేసిన సాగు నీటి ప్రాజెక్టులవల్ల రైతాంగం సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు ప్రస్థావన తీసుకొచ్చారు.



ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు తనను చాలా బాధపెట్టాయని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. తాను ప్రచారం కోసం బటన్ నొక్కే పనులు చేయలేదని అన్నారు. తాను ప్రేక్షకుడిగా మాత్రమే నిలబడినట్లు చెప్పారు. తాను క్రెడిట్ కోసం ప్రాకులాడే మనిషిని కాదని, తనకు ఎకరం పొలం కూడా ఈ ప్రాజెక్ట్ కింద లేదని తుమ్మల తెలిపారు.

## అదానీపై ఢిల్లీలో పోరాటం..

## తెలంగాణలో రెడ్ కార్పెట్..

### కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిపై కేటీఆర్ ఫైర్



**అక్షరవిజేత హైదరాబాద్ :** హిండెన్ బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ-సెబీ ఆరోపణలపై దేశవ్యాప్త ఆందోళనకు పిలుపులిచ్చిన కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం అదే అదానీ కంపెనీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలకడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా.? అని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నించారు. అదానీపై జాతీయ కాంగ్రెస్‌కు ఒక నీతి..? రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మరో నీతా..? అని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.

ఒక వైపు మీరేమో అదానీ-సెబీ ఆరోపణలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నారు. కానీ ఇక్కడ మీ కాంగ్రెస్ ముఖ్యమంత్రేమో.. అదానీకి స్వయంగా రెడ్ కార్పెట్ పరుస్తున్నారు.. అదానీ కంపెనీకి ద్వారాలు తెరుస్తున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఏకంగా అదానీకే అప్పగిస్తున్నారు అని కేటిఆర్ ధ్వజమెత్తారు.

అదానీ వల్ల దేశానికి నష్టం అన్నప్పుడు.. మరి తెలంగాణ రాష్ట్రానికి మాత్రం లాభమెలా అవుతుందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో.. అదానీ కంపెనీల ఆగమనాన్ని రాహుల్ గాంధీకి ఆపగలరా..? కాంగ్రెస్ సీఎం నిర్వాకాన్ని నిలదీసే ధైర్యం చేయగలరా..? అదానీ పెట్టుబడులకు ఫుల్ స్టాప్ పెట్టగలరా..? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మొట్టికాయలు వేయగలరా..? అంత శక్తి రాహుల్ గాంధీకి ఉన్నదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.
కాంగ్రెస్ రెండు నాల్కల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాల్ని కూడా నిశితంగా పరిశీలిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు అధికారమిచ్చిన పాపానికి.. తెలంగాణను అదానీకి అప్పగించాలని చూస్తే సహించమని, రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టంచేశారు. తెలంగాణ హక్కుల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టే పార్టీ బీఆర్ఎస్ అనే విషయాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టాకోవాలన్నారు కేటీఆర్.

## రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాది మోహిత్ రావు కీలక వాదనలు



**అక్షరవిజేత న్యూఢిల్లీ :** ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తరపు న్యాయవాది మోహిత్ రావు కీలక వాదనలు చేశారు. కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులో మంగళవారం హాజరు పరిచారు. కవిత కస్టడీ పొడిగింపుపై వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా కవిత తరపు న్యాయవాది మోహిత్ రావు వాదనలు వినిపించారు. సెక్షన్ 50 పీఎంఎల్ఏలో భాగంగా సాక్షులను ఒత్తిడి చేసి తప్పుడు వాంగ్మూలాలను నమోదు చేశారని మోహిత్ రావ్ కోర్టుకు మరోసారి స్పష్టం చేశారు. సాక్ష్యులు, అప్రూవర్ల వాంగ్మూలం నమోదు చేసిన సమయంలో చిత్రీకరించిన వీడియోలు, ఆడియోలను మాకు ఇవ్వండి అని కవిత తరపు న్యాయవాది కోరారు. ఒత్తిడి చేసి నమోదు చేసిన వాంగ్మూలాలు న్యాయపరంగా చెల్లుబాటు కావు అని న్యాయవాది పేర్కొన్నారు. శరత్ చంద్రా రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కవితపై ఈడీ ఆరోపణలు చేయడం సరికాదు. శరత్ చంద్రా రెడ్డితో ఏవో లావాదేవీలు జరిగాయని ఈడీ అంటోంది కానీ అనేక సంవత్సరాల నుంచి వారి మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని, అవి కూడా బ్యాంక్ లావాదేవీలు అని న్యాయవాది మోహిత్ రావ్ మరోసారి స్పష్టం చేశారు.

## బాక్సింగ్‌కే జీవితం అంకితమిచ్చా..

## ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నా

**అక్షరవిజేత న్యూఢిల్లీ :** ఒలింపిక్స్‌లో పక్కా పతకం సాధిస్తుందనుకున్న స్టార్ బాక్సర్ నిఖత్ జరిన్ ఖాళీ చేతులతోనే స్వదేశం వచ్చింది. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన నిఖత్ విశ్వ క్రీడ ల్లో తన పంచ్ పవర్ చూపించలేక నిరాశపరిచింది. అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. ప్రపంచ చాంపియన్‌షిప్ గెలుపొందిన ఇందూరు బిడ్డ ఒలింపిక్స్ మెడల్‌ను మాత్రం అందుకోలేకపోయింది. పారిస్‌లో విశ్వ క్రీడలు ముగిసిన మరునాడే ఈ యువ బాక్సర్ తన బాధను 'ఎక్స్' పోస్ట్ ద్వారా వెల్లడించింది. జీవితం మొత్తాన్ని బాక్సింగ్‌కే కేటాయించానని, ఒలింపిక్స్ ఫలితాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టంగా ఉందని నిఖత్ తెలిపింది. 'పారిస్ ఒలింపిక్స్ ముగిసిన సందర్భంగా చాంపియన్‌గా నిలిచిన నా ప్రత్యర్థి వూ యూకి అభినందనలు తెలియజేస్తున్నా. జీవిత ప్రయాణాన్ని అంగీకరించడం మాకు ఇప్పుడు చాలా కష్టంగా అనిపిస్తోంది. విజయాలు, ఓటములు, తప్పులు, అయోమయ పరిస్థితులు.. ఇవన్నీ అందులో భాగమే. ఒకే లక్ష్యం కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేశాక ఫలితాన్ని అంగీకరించడం చాలా కష్టంగా ఉంది. మది నిండా సందేహాలు నెలకొన్న ఈ సమయంలో నేనొక విషయం నేర్చుకున్నా. జీవితమనేది ఊహకందనిది. ఇది మన ఎదుగుదలతో ఓ భాగం. అన్ని ప్రశ్నలకు



ఒకేసారి సమాధానాలను లేకపోవడం కూడా మంచిదే. ఒకవేళ నేను నిన్న చాలా సంతోషంగా ఉంటే.. ఈరోజు ఓడిపోయినా పెద్దగా బాధపడను. ఎందుకంటే నేను మనిషినే. అల్లా నాకోసం ఏమి ప్లాన్ చేశాడో అదే నాకు అత్యుత్తమం. నేను అనుకున్న విధంగా అన్ని జరగవు అనే సత్యాన్ని నమ్మడం అలవాటు చేసుకుంటున్నా. ఆ దేవుడు అనుకున్నట్టే అన్నీ అవుతాయి. ఎందుకంటే ఆయనే కదా బెస్ట్ ప్లానర్. ఇప్పటికైతే నేను జీవిత ప్రయాణాన్ని ఆస్వాదిస్తా. వచ్చే ఒలింపిక్స్ మీద దృష్టి పెడుతా అని నిఖత్ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. నిజామాబాద్‌కు చెందిన నిఖత్ 50 కిలోల విభాగంలో ఒలింపిక్స్ బరిలో నిలిచింది. ఒలింపిక్ ట్రయల్స్‌లో దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్‌ను ఓడించిన ఆమె ఈసారి పతకం గెలవడం ఖాయం అనిపించింది. కానీ, అంచనాలు తప్పాయి. అయితే.. తొలి రౌండ్‌లోనే ఆమెకు చైనా బాక్సర్ వూ యూ చెక్ పెట్టింది.

# మార్షల్ ఆర్ట్స్ తో ఆత్మరక్షణ

-ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్పించాలి

-ప్రాణాపాయ స్థితిలో కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

-కరాటే నేర్చుకోవడం వలన ఆరోగ్యంగా, దృఢంగా ఉంటారు

-కరాటే మాస్టర్ జి రాఘవేందర్ యాదవ్






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని కరాటే మాస్టర్ జి రాఘవేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం కరాటే మాస్టర్ జి రాఘవేందర్ యాదవ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే మనిషికి చాలా అవసరమని అన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కరాటే తప్పనిసరిగా నేర్చుకునే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చదువుతోపాటు పిల్లలకు కరాటే నేర్పించాలని అన్నారు. కరాటే నేర్చుకోవడం వలన ఆత్మ రక్షణతో పాటు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటారని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో శత్రువులను సునాయాసంగా ఎదుర్కోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

# దేవరపల్లిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా విద్యార్థులు ర్యాలీ

-మండల స్థాయి, అధికారులు, ప్రజా ప్రతినిధులు

-పోలీస్ సిబ్బంది, విద్యార్థులు





అక్షర విజేత, గోపాలపురం : తూర్పుగోదావరి జిల్లా. గోపాలపురం నియోజకవర్గం. దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు. హర్ ఘర్ తిరంగ అనే కార్యక్రమాన్ని



వివిధ పాఠశాలల విద్యార్థులు , అధికారులు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో దేవరపల్లి మూడు రోడ్ల సెంటర్ నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ. ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు భారతదేశ స్వాతంత్ర స్వర్ణోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని "హర్ ఘర్ తిరంగా" ను భారత దేశంలో అన్ని గ్రామాల్లోనూ అన్ని ప్రాంతాల్లోనూ నిర్వహించు చున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగానే మన దేవరపల్లి గ్రామంలో దీని యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశ్యం తో విద్యార్థులు తో ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశంలో నివసించే.ప్రజలందరూ అత్యంత వైభవంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటి మీద జెండా ఎగురు వెయ్యాలని తెలియజేశారు. దీని ద్వారా మన జాతీయ సమైక్యతను మరియు జాతి గౌరవాన్ని అందరు గుర్తించే విధంగా మనం ప్రవర్తించాలని తెలిపారు. మన జాతీయ సమైక్యత భావాన్ని ప్రపంచంలో పలు దేశాలు కొనియాడేలా భారతీయులందరూ సమైక్యతను ఎలుగెత్తి చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి, ఎంపీడీవో పి. ప్రభాకర్ రావు. దేవరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్, ఎస్సై వి సుబ్రహ్మణ్యం, మండల విద్యాధికారులు, మాణిక్యం తిరుమల దాసు, కె ఎస్ ఎస్ వి అప్పారావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు

# ఆర్డినరి బస్సులు నడుపాలంటూ చిలప్ చెడ్ లో రోడ్డుపై విద్యార్థుల బైటాయింపు

-ఎక్స్ ప్రెస్ బస్సులను రద్దు చేసి ఆర్డినరి బస్సులను నడుపాలని గ్రామస్తుల డిమాండ్



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : నర్సాపూర్ నియోజకవర్గంలోని చిలప్ చెడ్ మండల కేంద్రంలో ఆర్డినరి బస్సులను నడుపాలంటూ మంగళవారం నాడు విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. తాము సమయానికి బస్సులు రాక అనేక అవస్థలు ఎదురుకుంటున్నామని విద్యార్థులు తెలిపారు. ప్రతిరోజు ఆర్డినరి బస్సులు అందుబాటులో లేక తమ తమ కళాశాలకు లేటుగా వెలుతున్నామని అన్నారు. కళాశాల సమయంలో నర్సాపూర్ నుండి జోగిపేట్ వెల్లె రూట్ లో ఎక్స్ ప్రెస్ బస్సులు నడుపుతున్నారని ఆ బస్సులో ప్రయాణం చేస్తే బస్ పాస్ పై 20 రూపాయలు ఎక్కువ పే చెయ్యాల్సి వస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద విద్యార్థులే ఎక్కువగా బస్ పాస్ పై ప్రతి రోజు పాఠశాల కు, కళాశాలకు వెళుతారని వారికి ఆర్డినరి బస్సులు మాత్రమే ఉపయోగ పడుతాయని గ్రామస్తులు విద్యార్థులకు మద్దతు పలికారు. ఎక్స్ ప్రెస్ బస్సులు మా కొద్దు ఆర్డినరి బస్సులే ముద్దు, డిఎం సారు రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డు పై ట్రాఫిక్ భారీ ఎత్తున జామ్ అయ్యింది. ట్రాఫిక్ జామ్ కావడం స్థానిక ఏ ఎస్సై మిస్బొద్దీన్ డిపో మేనేజర్ తొ మాట్లాడి రెపటి నుంచి సమయానికి ఆర్డినరి బస్సులను నడుపుతామని హామీ ఇచ్చారని విద్యార్థులతొ చెప్పడంతొ విద్యార్థులు ధర్నా విరమించారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్



అక్షర విజేత రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందువులు మైనార్టీగా ఉన్న బంగ్లాదేశ్లో అక్కడ ఉన్నటువంటి ప్రధాని హసీనా హిందువులకు రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఆ సందర్భంగా గత పది రోజులుగా బంగ్లాదేశ్లో హింసాకాండ హిందువులపై సెలరేగాయి

మైనార్టీ అయినటువంటి హిందువుల రిజర్వేషన్లు సాకుతోకేవలం హిందువుల పైనే టార్గెట్ చేయడం జరిగింది జమాతే ఎ ఇస్లాం ఉగ్రవాద సంస్థలు హిందువులు చిన్నపిల్లల నుండి మొదలు ముసలి వారి వరకు దొరికినట్టు దొరికినట్టు చంపడం జరిగింది వారిలో ఆడవారి ని మానభంగాలు చేస్తూ వారి యొక్క బట్టలు విప్పేసి హింసాత్మకమైనటువంటి సంఘటనలు చేయడం జరిగింది. అంతేకాకుండా వారిని సజీవ దహనం కూడా చేయడం జరిగింది బంగ్లాదేశ్ లోని ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నటువంటి హిందువులను బెదిరించి వారితో రాజీనామా పత్రాలను దగ్గర ఉండి రాజీనామా చేయించి వారు కేరింతలతో ఆనందపడ్డారు. అంతేకాకుండా బంగ్లాదేశ్ లోని రోజుకు లక్ష మందికి అన్నదానం పెట్టినటువంటి ఇస్కాన్ దేవాలయాన్ని ఇప్పు పెట్టడం జరిగింది. బంగ్లాదేశ్లో ఏనోట ఏ పేరు విన్న జ్యోతి బస్సు చటర్జీ అనే మహిళ హిందువుల దగ్గర నుండి స్వచ్ఛందంగా డబ్బులు వసూలు చేస్తూ అనేక స్వచ్ఛంద సంస్థలు నడిపిస్తూ ముస్లిమ్స్ సోదరులకు లేనివారికి దానం చేసేది విద్యాదానం అన్నదానం ఇలా ఎన్నో రకాలుగా చేసిన సంఘటనలు ఉన్నాయి ఎక్కడైనా ఆమె పేరే తలుచుకునేవారు కానీ అలాంటి మహిళ ఈరోజు బంగ్లాదేశ్ సంఘటనలో చనిపోవడం జరిగింది మామూలుగా చనిపోలేదు 1000 బస్కీలు తీయుస్తూ ఇరువై మందితో మనమంగానికి గురైచేసి చివరికి సజీవ దహనాన్ని గురి చేశారు అంతేకాకుండా అక్కడ ఉన్నటువంటి వీడియోను చిత్రీకరణ చేస్తున్న తన సోదరుని కూడా సజీవ దానం చేసిన సంఘటనలు జరిగినాయి బంగ్లాదేశ్లో ఉన్నటువంటి మైనార్టీ హిందువులు జమాతే ఎ ఇస్లాం ఉగ్రవాద చేతిలో చనిపోవడకంటే వాళ్ళ యొక్క దెబ్బలు తినడం కంటే పారిపోవడం ఉత్తమం అనుకొని పెద్దపెద్ద భవనాల నుండి దూకుడు జరిగింది కొంతమంది ప్రాణాలు పోవడం జరిగింది. కొంతమంది బతికి పారిపోవడం జరిగింది అంతేకాకుండా కొంతమంది అయితే 400 మీటర్లు లోతులో ఉన్నటువంటి బావిలో దూకి ప్రాణాలు కాపాడుకోవడం జరిగింది.

ఇకనైనా హిందువులందరూ కళ్ళు తెరిచి ఇప్పటికైనా అందరం ఐకమత్యంగా ఉండాలని అన్నారు బంగ్లాదేశ్లో జరిగినటువంటి సంఘటన సందర్భంగా మంగళవారం జనతా పార్టీ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లో బందు పిలుపునివ్వడం జరిగింది అందుకు వ్యాపార వేతలందరూ ప్రజలు యువకులు అందరూ స్వచ్ఛందంగా బంద్ చేసి స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ల పోశం,

పట్టణ ప్రధాన కార్యదర్శిలు కట్ట ఈశ్వర చారి. మాసు సత్యనారాయణ. పట్టణ ఉపాధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్. వైద్య శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి జీడి ప్రభాకర్. బిజెపి పట్టణ కార్యదర్శి ఓరుగంటి సాయి కృష్ణ.జిల్లా కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కళాధర్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. ఠాగూర్ దన్ సింగ్. దండు రాజేందర్. బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్ నాయక్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. నాయకులు మోతుకూరు దేవేందర్ ఈదినూరి రంజిత్. అరిగేల రవీందర్. ఉర్సు నరసయ్య. దుర్గం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

-బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య బిజెపి పార్టీ నాయకులతో హైదరాబాద్ లోని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య వికారాబాద్ జిల్లాలోని ఎస్సీల సమస్యలను తీర్చే విధంగా కృషి చేయాలని అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన వారిలో ఎల్లకొండ మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ యాదవ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు అర్జున్ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిననర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి: తక్కల్లపల్లి



అక్షర విజేత, నర్సంపేట/ ఖానాపురం మండలంలోని అశోకనగర్ గ్రామనికీ చెందిన పెరలా శాంతయ్య అనారోగ్యంతో గతరాత్రి మరణించగా వారి మృతదేహంపై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన తక్కలపల్లి రవీందర్ రావు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్ది శ్రీనువాస్ గౌడ్ మండల ఎస్ సీ సెల్ అధ్యక్షులు,జాడి అచ్చుత మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి మాజి వార్డ్ నెంబర్ పొనుగోటి ప్రవీణ్ ఎస్ సీ సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య, పెండ్లి రాజు,బానోత్ మల్లేష్,బొంపెల్లి అనిల్ రాజు , తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం ఆవుల రాజిరెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట. :** శివ్వంపేట మండల కేంద్రంలోని పిలుట్ల గ్రామంలో కొత్తపేట గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.

ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ , మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ,బండారి గంగాధర్ , బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ , మంతూరి రమేష్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ రాఘవ రెడ్డి , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయారు చేయు విధానంపై శిక్షణా కార్యక్రమం

## -ఎంపీడీవో పి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**అక్షర విజేత, గోపాలపురం :** గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం రామన్నపాలెం గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్లకు కార్యదర్శులకు చెత్త నుండి సంపద తయారు చేయు విధానంపై శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో పి. ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు వద్ద ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రిఫ్రెస్ శిక్షణ కార్యక్రమం నందు వర్మీ కంపోస్టు తయారీ విధానం గురించి, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి. వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కూచిపూడి భూల్ల రావు, శ్రీరంగం రామలక్ష్మి, రాయి అన్నపూర్ణ, బొంత నాగమణి, కే అనంతలక్ష్మి, కార్యదర్శులు ఎస్ రామచంద్రరావు, ఎస్కే షరీఫ్, రాణి, తదితర గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ కార్యదర్శి, సచివాలయ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# చెంది ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం!!





**అక్షర విజేత ,శివంపేట. :** శివంపేట మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండి లో మంగళవారం నాడు ఇటీవల బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు విజేందర్ రెడ్డి మరియు పదోన్నతి పై వెళ్లిన శాస్త్రుల వామన శర్మ ,హేమలత మేడం కు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారి సేవలను తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కొనియాడారు. అనంతరం వారిని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కోట సురేందర్, సీనియర్ ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి, అరుణ, రోజ్ మేరీ ,సంతోష్ కుమార్ గుప్త, నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు వెంకటరామా రావు,గౌరీ శంకర్ శర్మ, శాబుద్దిన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పుష్ప ,నారాయణ రావు,జీవ రత్నం , చెంది ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు.

# మందమర్రి తోటి హోంగార్డు భార్య గుండెపోటుతో అనారోగ్యానికి గుర్రై చనిపోతే వారికి తోటి హోంగార్డు మిత్రులు ఆర్థిక సహాయం.



**అక్షర విజేత మందమర్రి :** మందమర్రి సర్కిల్ హోంగార్డ్ మిత్రులు . రంజాన్ ఆగస్టు-13-2024 మంగళవారం నాడు 12500/-రూపాయలు మరియు ఒక రైస్ బ్యాగ్ ఇచ్చి ఆసరాగా,అండగా నిలిచిన తోటి హోంగార్డు మిత్రులు. అలాగే ఎస్సై .25 కిలో రైస్ బాగ్ ఇవ్వడం జరిగింది మందమర్రి ప్రాంతానికి చెందిన రంజాన్ అనే హోమ్ గార్డ్ వాళ్ల భార్య హార్ట్ ఎటాక్ తో చనిపోయింది అది తెలుసుకున్న తోటి హోమ్ గార్డ్స్ తలా కొంత మనీ కలెక్ట్ చేసి స్థానిక ఎస్సై. చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. దానికి సహకరించిన మందమర్రి సర్కిల్ హోంగార్డ్స్ మందమరి ఎస్సై . అందరికీ ధన్యవాదాలు. చెప్పారు.

# జోరుగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మకాలు



-బెల్ట్ షాప్ ల యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులు అని ఆరోపణలు

-స్టిక్కరింగ్ పేరుతో అదనంగా డబ్బులు వసూలు

-వైన్ షాప్ లో దొరకని మద్యం బెల్టు షాపులో దొరుకుతుంది

-గల్లీకో బెల్ట్ షాప్... విచ్చలవిడిగా మద్యం అమ్మకం

-ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారుల చర్యలు నీళ్లు

**అక్షర విజేత :తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** మద్యం వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కి సిండికేట్ ఏర్పడి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. మద్యం వ్యాపారుల కనుసన్నుల్లోనే జోరుగా నడుస్తున్నాయి. రిటైల్ షాపుల్లో ఎమ్మార్పీకి మించి అమ్మకాలు జరుగుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల ఎక్సైజ్ శాఖ పరిధిలోని శ్రీనివాస వైన్స్, భద్రకాళి వైన్స్ తొర్రూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో నడుస్తుంది. ఒక్కొక్క వైన్ షాప్ పరిధిలో 100 నుండి 200 బెల్టు షాపులు గ్రామాల్లో నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్నారు. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ శాఖ అధికారులు అండదండతోనే ఇష్టారీతిన వ్యవహరిస్తు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి అమ్మకాలు జరుపుతున్నారు అని ఆరోపణలు.

### స్టిక్కరింగ్ పేరుతో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం రవాణా

తొర్రూరు పట్టణం లోని శ్రీనివాస వైన్స్, భద్రకాళి వైన్స్ షాప్ మద్యం వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా ఇష్టారాజ్యంగా ధరలు పెంచి బహిరంగంగా విక్రయాలు సాగిస్తున్నారు. ఫుల్ బాటిల్ పై 30 నుంచి 40, హాఫ్ బాటిల్ పై 20 నుంచి 30, క్వార్టర్ సీసా పై 10 నుంచి 15 వరకు రేట్లు నిర్ణయించి బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తుండడంతో బెల్ట్ షాప్ యజమానులు ఒక్కొక్క బీరుపై 20 నుంచి 40 రూపాయల వరుకు అధికంగా వసూలు చేస్తున్నారు.

అలాగే నిబంధన విరుద్ధంగా ప్రత్యేకంగా మద్య సీసాలపై స్టిక్కర్లు వేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఒక వైన్ షాప్ కింద 200 బెల్టు షాపులు నడిపిస్తూ మద్యం బాటిళ్ళను ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం షాపు నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు 20 రూపాయలు కలిపి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తుంటే, బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం వ్యాపారు నిర్ణయించిన ధరపై 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మొత్తంగా ఇద్దరు కలిసి ఒక బాటిల్ పై 40 నుంచి 60 రూపాయలు పెంచి బెల్ట్ షాపుల్లో అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో రాత్రింబవళ్లు విచ్చలవిడిగా మద్య అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరించడం పట్ల అంతర్యం ఏమిటో తెలియడం లేదని పలువురు గుసగుసలాడుతున్నారు.

### వైన్ షాపుల్లో మద్యం కల్తీ జరుగుతుంది అని ఆరోపణలు..?

తొర్రూరు పట్టణం లో మద్యం కల్తీ జరుగుతుందని మందుబాబుల ఆరోపణలు. ఎక్కువ ధర కలిగిన మద్యం సీసాలో నీళ్లతో పాటు చీఫ్ లిక్కర్ నింపుతూ కల్తీ దందా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లిక్కర్ కంపెనీ నుంచి నాణ్యతతో వస్తున్న అధిక ధర కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ ఆరోపణలు రావడం గమనార్హం. ఈ సీసాల మూత ఒడుపుతో తీసే ప్రాక్టీస్ ఉన్న వ్యక్తులను మద్యం షాపులో వర్కర్లుగా పెట్టుకొని ఈ దందాకు తెరలేపుతున్నట్లు తెలుస్తుంది. సీసాలోని కొంత మద్యాన్ని పక్కనపెట్టి ఆస్థానంలో తక్కువ ధర కలిగిన చీప్ లిక్కర్ను మిక్స్ చేస్తున్నరంటూ ప్రజలు బాటంగానే చెప్పుకుంటున్నారు. వాసన రాకుండా నీళ్లు కలుపుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే

మద్యం వ్యాపారులు ప్రభుత్వ నిర్ణయించిన రేట్లకు మించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బెల్ట్ షాప్ నిర్వాహకులు చెప్పినట్టే ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించిన వైన్ షాప్ నుండి మాత్రమే బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం బాటిల్ తెచ్చుకోవాలనే నిబంధనలను కఠిన తరం చేసి మరి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. లేని యెడల బెల్ట్ షాపులపై దాడులు చేసి పంచనామా చేయకుండా మద్యాన్ని తమ సొంతానికి వాడుకుంటున్నరనే ఆరోపణాలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన తొర్రూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో జరిగినట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలని పలువురు బాటంగానే చర్చించుకుంటున్నారు.

# క్విట్ ఇండియా మూమెంట్ సెమినార్ లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం

## -పాల్గొన్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు శ్రీ కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా మూమెంట్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల కోసం తాను ఎల్లవేళలా పనిచేస్తానని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు కూడా తమకు చదువు నేర్పించే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులను గౌరవించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. సమయంతో పాటు కాలాన్ని వినియోగించుకుని క్రమశిక్షణగా బతకడం నేర్చుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, లక్మి కాంతం, నర్సాపూర్ మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, శివ్వంపేట్ మండల అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కౌడ్డిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, నవీన్ గుప్త, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మణిధిప్, మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, నాయకులు కళాశాల ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బ్లేజర్ సుట్స్ అందజేత



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు, కేసి డయాగ్నస్టిక్ వ్యవస్థాపకులు రావి కంటి చాందిని, కృష్ణ చైతన్యలు 50వేల రూపాయల విలువగల ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ తెలిపారు. ఏకరూప దుస్తులు అందించడమే కాకుండా, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్య అభ్యసిస్తు విద్యలోప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు బ్లేజర్ సుట్స్ అందజేశారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు, బ్లేజర్ సుట్స్ అందజేసిన కేసి డయాగ్నస్టిక్ వ్యవస్థాపకులు రవి కంటి చాందిని, కృష్ణ చైతన్య లకు, విద్యార్థిని, విద్యార్థుల, గ్రామస్తుల, ఉపాధ్యాయుల బృందం తరపున సుంకెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంధ్రయ్యా, సిఆర్పిలు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# 'హ్యాపీ ఇండిపెండెన్స్ డే' మెసేజ్లు నమ్మొద్దు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** సైబర్ నేరగాళ్లు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 'హ్యాపీ ఇండిపెండెన్స్ డే' అంటూ మెసేజ్లు, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రివార్డ్ వచ్చిందని లింకులు పంపిస్తారని, అలాంటి వాటిని ప్రజలు నమ్మొద్దని నిజామాబాద్ టౌన్ సిఐ నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. అవి ఓపెన్ చేస్తే డబ్బులు మాయం అవుతాయని ఆయన వివరించారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఎవరూ క్యాష్ బ్యాక్ పంపరని, అలాంటి లింకులు ఓపెన్ చేయొద్దంటూ ఆయన అన్నారు.



# ఎల్ఓసి అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ గంగాధర్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం ఆర్ఎంపీ డాక్టర్ గంగాధర్ ను హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కార్యకర్తల ద్వారా, గ్రామస్తుల ద్వారా, కుటుంబ సభ్యుల ద్వారా ఆర్ఎంపి డాక్టర్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద 75 వేల ఎల్ఓసి బాధిత ఆర్ఎంపి డాక్టర్ గంగాధర్ కుటుంబ సభ్యులకు, కమ్మర్ పల్లి మండల, ఉప్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎల్ఓసి ని అందించారు. బాధిత ఆర్ఎంపీ డాక్టర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# బంగ్లాదేశ్లో హిందువులపై దాడిని నిరసిస్తూ బాన్సువాడలో కొవ్వొత్తుల ర్యాలీ



**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని కొవ్వొత్తుల ప్రదర్శన బంగ్లాదేశ్లో హిందువులపై ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న మరణకాండ నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు ప్రారంభమయ్యాయి. బంగ్లాదేశ్లో ఒక హిందువులని లక్ష్యంగా పెట్టుకొని ఒక వర్గం దాడులకు పాల్పడడం, చిన్న పెద్ద మహిళ యువతి వృద్ధురాలు అనే తేడా లేకుండా అత్యాచారాలకు పాల్పడుతూ హత్యలను చేస్తున్నారు. దీనిని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో మంగళవారం రోజు అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రధాన వీధుల గుండా హిందు ధార్మిక సంఘాలు నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను ప్రజలను చైతన్య పరచడానికి హిందూ ధార్మిక సమస్త నిర్వాకులు ముందుకు వచ్చి కొవ్వొత్తుల ర్యాలీని ప్రధాన వీధుల గుండా నిర్వహించారు

# పరిశుభ్రత పనులు కొనసాగించిన భీంగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు

**-చిత్తశుద్ధి లేని అధికారులు**





**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, కాలనీకి చెందిన కొందరు యువకులు అస్లాం, మోబిన్, విజయ్, గజ్జల నవీన్ ,బజ్జి రామ్ లు కలిసి కాలనీవాసులు కొంతమేరకు సొంతంగావిరాళాలు వేసుకొని కాలనీలో గల సీ.సీ. డ్రైనేజీలను శుభ్రం చేయించుకున్నారు. కాలనీ ప్రక్కనే గల మురుగు కాల్వ మాదిరిగా వర్షం నీటితో నిల్వ కావడంతో దోమలు పెరిగి కాలనీవాసులు పలు జ్వరాల బారిన గురవుతున్నారు. దీంతో కాలనీవాసులు జెసిపి తో మురుగు కాల్వ మాదిరిగా ఉన్న ప్రాంతాన్ని జెసిబి తో శుభ్రం చేయించుకున్నారు. భీమ్గల్ పట్టణ అధికారులకు, మున్సిపల్ అధికారులకు, మండల అధికారులకు కాలనీ సమస్యలపై ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని, దీంతో చేసేదేమీ లేక తాము అందరం కలిసి తమ సొంత డబ్బులతో పరిశుభ్రతను చేయించుకున్నామన్నారు. స్పందించని అధికారులకు దండాలు పెట్టాలని, ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందని కాలనీవాసులు ఆరోపించారు. ఇంటి పన్ను, నీటిపన్ను బకాయిలు మాత్రం బలవంతంగా వసూలు చేసుకుంటారని, కాలనీ సమస్యల పట్ల పట్టించుకోవడంలేదని కాలనీవాసులు అధికారుల పేరు పట్ల ఆగ్రహాలు వ్యక్తం చేశారు. కాలనీ లో పేరుకుపోయిన సమస్యలపై, స్పందించని అధికారులపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్కు సోమవారం ప్రజావాణిలో కాలనీవాసులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్న మండల పోలీస్ అధికారులు



**అక్షర విజేత మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోనకల్ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ దేవతి రవి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మృతి చెందారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మంగళవారం రోజున మోర్తాడ్ మండలంలోని దోనకల్ స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు ఆర్మూర్ డివిజన్ ఏఎస్పి బస్వారెడ్డి, భీంగల్ సి.ఐ. శ్రీనివాస్, మోర్తాడ్ ఏరుగట్ల కమ్మర్పల్లి మెండోరా, మండలాల ఎస్సైలు జి .అనిల్ కుమార్, మచిందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, యాసిర్ అరపత్, పలువురు ఎస్సైలు, మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రవి అంత్యక్రియలకు విచ్చేసి పార్థివ దేహం పై పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కన్నీటి వీడ్కోలుతో అంతక్రియలు నిర్వహించి, మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులైన పిల్లలను, కుటుంబ సభ్యులను పోలీస్ అధికారులు పరామర్శించారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ దేవత రవి అంత్యక్రియల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అంత్యక్రియలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆర్మూర్ ఏ.ఎస్పీ, బస్వా రెడ్డికి మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ దేవతి రవి గత 30, సంవత్సరాలుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, గత మూడు సంవత్సరాల క్రితం దేవతి రవి భార్య సైతం మృతి చెందిందని, హెడ్ కానిస్టేబుల్ దేవత్ రవి మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పోలీస్ అధికారులకు విన్నవించారు. హెడ్ కానిస్టేబుల్ దేవతి రవి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని పోలీస్ శాఖ అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా ఏ.ఎస్పి. బస్వారెడ్డి జిల్లా ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని ఏఎస్పి బస్వా రెడ్డి పేర్కొన్నారు. హెడ్ కానిస్టేబుల్ మృతి చెందడం పట్ల, ఆయన పిల్లలు అనాధ కావడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, మాజీ ఎంపిటిసి దేవతి అశోక్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీను, మాజీ సర్పంచ్లు, పలువురు నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్ పల్లి, భీంగల్, బాల్కొండ, పలు మండలాల్లోని విశ్వహిందూ పరిషత్, ఆయా మండలాల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా మలల కేంద్రాల్లో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్, బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బంద్ విజయవంతం అయిందని ఆయా మండలాల విశ్వహిందూ పరిషత్ పార్టీ అధ్యక్షులు, ఆయామండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్, ఏలేటి నారాయణరెడ్డి, పలువురు మండల అధ్యక్షులు, నాయకులు, అధిక సంఖ్యలో బందును విజయవంతం చేసి, నిరసన కార్యక్రమాలు నిర్వహించి, ఆయా తాసిల్దారులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. సందర్భంగా ఆయా మండలాల బిజెపి పార్టీ , విశ్వ ఇందు పరిషత్అధ్యక్షులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై హత్యలు, అత్యాచారాలు, మహిళలు, చిన్నపిల్లలు, అనే తేడా లేకుండా హిందువులపై దాడులు చేస్తూ, హత్యలు చేస్తూ, ఉంటే భారతదేశంలోని భారతదేశ ప్రజలు, భారత్ లో ఉన్న హిందువులు, కేంద్రంలో ఉన్న ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం సైతం చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. బాంగ్లాదేశ్ భారత్ లో భాగమేనని హిందువుల దాడులు చేసేవారు గుర్తించాలని, ఇలాగే దాడులు కొనసాగితే, భారత దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న హిందువులపై దాడులు, చలో హత్యలు,అత్యాచారాల కు నిరసనగా దేశవ్యాప్తంగా బందును విజయవంతం చేయడం, నిరసన తెలుపడం పట్ల విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు, బిజెపి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండలాల అధ్యక్షులు పుప్పల నరేష్, ఏలేటి నారాయణరెడ్డి, ఎంపీటీసీలు సుంకెట్ వడ్డం ప్రసాద్ ప్రసాద్, బొల్లి శంకర్, కస్పా లక్ష్మి నరసయ్య, తీగల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బి.జీ. గంగారాం, పాలెం కుంట శ్రీనివాస్, మాజీ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దోనకల్ శ్రీనివాస్ రెడ్డి, ఏర్గట్ల మండల మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, భోగ దేవేందర్, బద్దం గంగారెడ్డి, పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వాయినాడ్ వరద బాధితులకు ఆర్థిక సాయం చేయండి

-సిపిఎం తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి : కేరళ వాయినాడు వరద బాధితుల సహాయర్థం సిపిఎం తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. విరాళాలు విస్తృతంగా సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ మాట్లాడుతూ, కేరళ రాష్ట్రం వాయినాడ్ జిల్లాలో భారీ వర్షాలు పడి ప్రకృతి బీభత్సం వల్ల కొండ చర్యలు విరిగి ఇప్పటివరకు 400 పై చీలుకు ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఇండ్లు భూమిలో కలిసి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణనష్టం, ఆస్తి నష్టం తో తీవ్ర బాదల్లో ఉన్నారని అన్నారు. వయనాడు ప్రజలకు కేరళ సిపిఎం ప్రభుత్వం చర్యలు ముమ్మరంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం గొప్పతనము అన్నారు. సిపీఎం పార్టీ చేస్తున్న విరాళాల సేకరణకు వ్యాపారులు రాజకీయ నాయకులు స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చి ఆదరించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, నాయకులు ఉమ్మగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, దర్గయ్య, సాంబయ్య, సాయి మల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

-ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సహజమేనని విద్యార్థుల మనసులను చూరగొన్న ఉపాధ్యాయులను విద్యార్థులు ఎన్నటికీ మర్చిపోరు ఎంఈఓ తగిరెడ్డి దేశి రెడ్డి



అక్షర విజేత నంగునూరు:- నంగునూరు మండలం నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి గత నెలలో జరిగిన బదిలీలలో ఇతర పాఠశాలలకువెళ్లినఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో నర్మెట ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసి విద్యార్థులకు చక్కటి శ్రద్ధతో విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల ఉపాధ్యాయులు భోజు సీతారాములు కల్లాటి శ్రీనివాస్ గడీల శ్రీకాంత్, శారద కు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ప్రాథమిక పాఠశాల నర్మెట్టలో పనిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించడం జరిగింది. సందర్భంగా బదిలీ కాపాడిన ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు రాగి జావా తాగడానికి వీలుగా స్టీల్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మనీష్ కుమార్ ,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గారు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత , పాఠశాల ఉపాధ్యాయ బృందం తహసీల్ సుల్తానా అర్షద్ యాదగిరి సునీత లలిత , విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ యువకులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కార్మికులుగా మారుస్తున్న ఉపాధ్యాయులు

అటెండర్లు లేకనే పిల్లలతో చేయిస్తున్నాం.





అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి : పంద్ర ఆగస్టు వచ్చింది అని పిల్లలతో స్కూలు శుభ్రపరచక్రమంలో చీపిర్లు బూజు కర్రలతో పనులు చేయిస్తున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. రెండు రోజుల్లో పంద్ర ఆగస్టు ఉందని ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలతో స్కూలు శుభ్రం చేయిస్తూ ఉడిపిస్తూ బూజు దులిపిస్తూ వెట్టి చాకిరి చేపిస్తున్నారు. విద్యార్థులకు బుద్ధులు చెప్పవలసిన ఉపాధ్యాయులు ఇలా స్కూల్ పిల్లలతో పనులు చేయిస్తూ ఉంటే చూసే తల్లిదండ్రులకు ఎంతగానో బాధ కలిగిస్తుంది. అదేమిటని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే మా స్కూల్లో అటెండర్లు లేరు పంద్ర ఆగస్టు కోసమని పిల్లలకి పనులు చెప్పడం ఇదేం పెద్ద నేరం కాదని దబాయిస్తుండడం గమనార్హం. ప్రభుత్వ బడులలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని అనేకమార్లు పై అధికారులకు విన్నవించుకున్నా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎందుకు దాటవేస్తున్నారో తెలియదని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక తొర్రూరు మండల కేంద్రంలోని ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో అనేకసార్లు ఇలాంటి సంఘటనల గురించి అనేక పత్రికల్లో ప్రచురించిన కూడా పదేపదే పిల్లలచే పనులు చేయిస్తూనే ఉన్నారు. ఇలాంటి పనులు చేయించడం వలన భవిష్యత్తులో కార్మికులుగా మారి వాళ్ళ భవిష్యత్తు అంధకారంలోకి పోతుందనే భయం తల్లిదండ్రులు పట్టుకుంది. ఇకనైనా స్థానిక అధికారులు, జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునావురావృతం కాకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నంగునూరు మండల ఎస్ జి టి యు కార్యవర్గం ఎన్నిక

అక్షర విజేత నంగునూరు:- నంగునూరు మండలం సెకండియర్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఈరోజు ప్రాథమిక ఉన్నత పాఠశాలముంద్రాయిలోఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గత బదిలీలలో ప్రమోషన్లలో ఎస్ జి టి ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని చర్చించడం జరిగింది. ఎగ్జిట్ ఉపాధ్యాయుల పట్ల వివిధ ఉపాధ్యాయ సంఘాల ధమన నీతిని ఖండించడం జరిగింది. ఎస్ జి టి యు నూతన నంగునూరు మండల కమిటీగౌరవ అధ్యక్షునిగా వీ రాజిరెడ్డి అధ్యక్షునిగా బి బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి గా వి శ్రీనివాసరెడ్డి కోశాధికారిగా జి గోవర్ధన్ ఉపాధ్యక్షునిగా యు శ్రీనివాస్ మరియు మహేందర్ రెడ్డిమీడియా సలహాదారునిగా గడిల శ్రీకాంత్ ఎన్నికవ్వడం జరిగింది.



# పరిధి దాటి వైద్యం చేస్తున్న ఆర్ ఎం పీలు

- తనిఖీల్లో అధిక మొత్తంలో బైటపడిన మందులు
- క్లినిక్లను సీజ్ చేసిన వైద్య సిబ్బంది



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామంలో రమేష్ , మోహన్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను మంగళవారం జిల్లా వైద్య సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఎంపీలు తమ పరిధికి మించి వైద్యం అందిస్తున్న విషయాన్ని గమనించి క్లినిక్లను సీజ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్. కె . సిద్ధప్ప ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ లో జిల్లా అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలలో అధిక మొత్తంలో మందులు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్, క్యాల్షియం ఇంజక్షన్స్, బీ- కాంప్లెక్స్ ఇంజక్షన్స్, చిన్నపిల్లలకు ఇచ్చే సిరప్స్, నెబులైజర్ , పెద్దలకు ఇచ్చే యాంటీ బయాటిక్ ఇంజక్షన్స్, ఆస్తమా రోగం కు సంబంధించిన మెడిసిన్స్, వివిధ ప్రవేటు ఆసుపత్రులకు సంబంధించిన రెఫరల్ స్లిప్పులు ఉండడం, ఐ. వి స్టాండ్స్, బెడ్స్ గమనించిన వైద్య సిబ్బంది ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా రక్త పరీక్షల కొరకు దగ్గర్లోని ల్యాబ్ లకు రోగులను రెఫర్ చేసి టెస్టులను చేయించి చికిత్స లు కూడా చేస్తున్నట్లు అధికారులు వారి దగ్గర ఉన్న రోగుల టెస్ట్ రిపోర్టులను జిల్లా అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స లు నిర్వహిస్తున్న వారు ప్రథమ చికిత్స లు చేయకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తున్నందు వల్ల, ప్రథమ చికిత్స కేంద్రం బోర్డుపై డాక్టర్ సింబల్ ఉంచుకోవడం వల్ల, ప్రథమ చికిత్స కేంద్రాలలో ఎక్కువ మొత్తంలో మెడిసిన్స్, ఐ వి స్టాండ్స్, బెడ్స్ (క్లినిక్ సెట్ అప్) ఉన్నందువల్ల, రమేష్ , మోహన్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేయడం జరిగింది. నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలోమాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ . ప్రసన్న రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నరసయ్య పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ టెక్నాలజీ ఎంతో అవసరం!

-విద్యార్థుల కోరిక మేరకు లాప్టాప్ అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!





అక్షర విజేత ,శివంపేట. : శివంపేట మండల కేంద్రంలోనిపాంబండ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ కి ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 36,000 వేల విలువ చేసే ల్యాప్ టాప్ నుఅందజేశారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు నేటి కాలంలో కంప్యూటర్ టెక్నాలజీ ఎంత అవసరమని అన్నారు. విద్యార్థుల కోరిక మేరకు లాప్టాప్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఉసిరిక పల్లి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు ,నవీన్ గౌడ్ , గోపాల్, కృష్ణ ,యాదగిరి, కుమ్మరి నర్సింలు, గుమ్ముల భాస్కర్, దుబ్బ శివులు ,కరుణాకర్ పెద్ద గోల శివులు , పి,శివులు ,స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రావు, వామన్ శర్మ, శ్రీధర్ రావు వేణు గోపాల్ రెడ్డి చేన్న, జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు బస్సు పాసులు అందజేత



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ చార్జితో ప్రయాణించే వికలాంగుల బస్సు పాసులను ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో మంగళవారం వికలాంగులకు బస్సు పాసులను అందరి చేయడం జరిగింది. ఈ పాసులతో వికలాంగులు తెలంగాణలో ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులలో ఆఫ్ చార్జీతో ప్రయాణించవచ్చని వనపర్తి బస్ డిపో ఇన్చార్జి ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, ధర్మవరం గ్రామ మాజీ సర్పంచ్ మధు నాయుడు, రమణారెడ్డి,భాస్కర్ బ్యాంకు మిత్ర, గ్రామీణ బ్యాంక్, హరికృష్ణ బిజెపి బూత్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రహ్మణ నూతన కమిటి ఎన్నిక




**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని గౌతం నగర్ లో మంగళవారం నాయి బ్రహ్మణ నూతన కమిటి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిమల లింబద్రి, ప్రధాన కార్యదర్శిగా పసుపునూరి రాములు, కోశాది కారిగా పసుపునూరి బాలరాజు ని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన నాయి బ్రహ్మణల్లు మాట్లాడుతూ కుల బందవుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. సంఘం తోనే బలం అని నమ్మరు. అందరం ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోగాల్గుతమని భావించారు. ఏక తాటిపై కి వచ్చి ఎన్నికలు నిర్వహించుకున్నామన్నారు.

# నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టిన అధికారులు

**-గ్రామసభలో రసభాస**

**-సంబంధిత అధికారులపై చట్టరీత్యా చర్యలు**



**అక్షర విజేత కొండపాక :** మండల పరిధిలోని మంగోల్ గ్రామంలో గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం జరగడంతో జిల్లా డిఆర్డిఏ అడిషనల్ పిడి బాలకృష్ణ మంగళవారం రోజున గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు . అనంతరం డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి పంచాయతీ రికార్డుల ను ఎం పి డి ఓ వెంకటేశ్వర్లు తో కలిసి తనిఖీ చేయగా పంచాయితీ కార్యదర్శి , స్పెషల్ ఆఫీసర్ లు ఫోర్జరీ చేసిన రికార్డులు చూపించి మభ్య పెట్టడానికి చూసారన్నారు . అధికారుల విచారణలో సుమారు 3 లక్షల 52 వేల రూపాయలు దుర్వినియోగం అయినట్లు తెలిసింది. దీంతో నిలదీసిన అధికారులకు మరో పదిహేను రోజులలో దుర్వినియోగం జరిగిన నిధులను తిరిగి కట్టుతామని ఒప్పుకున్నట్లు తెలిపారన్నారు . ఈ సందర్భంగా డిఆర్డిఏ అడిషనల్ పిడి మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల ను తిరిగి పంచాయతీ అకౌంట్లో జమ చేయించి , పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# విజయోత్సవ ర్యాలీకి తరలిన సిద్దిపేట జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు



**అక్షర విజేత కొండపాక :** ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈనెల ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ, సమాజమంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మంద కృష్ణ మాదిగ హైదరాబాద్ గడ్డమీద అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహించే విజయోత్సవ ర్యాలీకి సిద్దిపేట నుండి ఎంఆర్పిఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో -లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ గారు ఎం ఆర్ పి ఎస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాకీ ప్రభాకర్ ,పెరిక పరశురాములు ,పెద్దమాతరి బాబు ,సామ్రాట్ ప్రకాష్ ,జేరిపోతుల లక్ష్మణ్ ,పిన్నింటి శ్రీహరి సింధు ,బింగి రాజేష్ ,దబ్బెట దర్శన్ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాకేష్ ,పల్లె బాబు తదితరులు పాల్గొన్నారు..

# టీజీ డీఎస్సీ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల




**అక్షరవిజేత హైదరాబాద్ :** టీజీ డీఎస్సీ పరీక్షల ప్రాథమిక కీ విడుదలైంది. స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్‌లో కీలు, రెస్పాన్స్‌షీట్స్‌ను అందుబాటులో ఉంచినట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 20వ తేదీలోగా అభ్యంతరాలు తెలపాలని అధికారులు సూచించారు. డీఎస్సీ పరీక్షలను ఈ ఏడాది జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. డీఎస్సీ ప్రాథమిక కీ కోసం https://tgdsc. aptonline. in/tgdsc అనే వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేయండి.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**-యుద్ధాల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయి.**

**-వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆవాజ్ నేతల నేతల నిరసన.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయెల్ గత కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులు, మారణహెూమాన్ని తక్షణమే ఆపాలని, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి జబ్బార్ డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు.మాట్లాడుతూ.పాలస్తీనా భూభాగంపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 'స్వతంత్ర పాలస్తీనా కోసం చర్యలు చేపట్టాలని,ఇజ్రాయెల్ దాడులతో మానవాళి వినాశనం నాశనం అవుతుందన్నారు.అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలు ప్రపంచ మానవాళికి వినాశనంగా మారిందని పాలస్తీనాపై దాడులను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి నాలుగు సార్లు తీర్మానం చేసినా ఇజ్రాయెల్ పట్టించుకోలేదన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేసిందని అన్నారు. ఆయుధాలను అమ్ముకునేందుకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతున్నదని చెప్పారు. ఇజ్రాయెల్ విద్యార్థులకు ఎలాంటి సహకారం అందించొద్దంటూ అమెరికా సహా అన్ని దేశాల్లోని విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇది పాలస్తీనా మీద జరుగుతున్న దాడి కాదనీ, మానవాళి మీద, ప్రపంచ శాంతి మీద జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేసి పరోక్షంగా ఆ యుద్ధంలో భాగస్వామిగా మారిందని విమర్శించారు. ఆ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలస్తీనాకు ప్రపంచ ప్రజలంతా అండగా ఉండాలనీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మునీరుద్దీన్ గారు, వనపర్తి పట్టణ పెద్దలు వారిస్ మౌలానా గారు, ఆవాస్ నాయకులు ఖలీల్ ప్రజా సంఘాల నాయకులు డివైఎఫ్ఐ రాజశేఖర్, మహేష్, బాబు, రాము, ఐద్వా అధ్యక్షురాలు సాయిలీల,ఉమా నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోర్టు తీర్పుకు నరేంద్ర మోడీకి మందకృష్ణ మాదిగ కి ఎలాంటి సంబంధం లేదు

**-ఎమ్మార్పీఎస్ నాయకులు దేవులపల్లి రాజేందర్**



**అక్షర విజేత నంగునూరు:-**ఎస్సీ వర్గీకరణ కోర్టు తీర్పుతో మందకృష్ణకు బిజెపి ప్రభుత్వానికి ఏమి సంబంధం లేదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేవులపల్లి రాజేందర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారు ఆ మరుల పేరు పలకకుండా ఎమ్మార్పీఎస్ పార్టీ పెట్టి ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని పక్కనపెట్టి ఆ పార్టీని కూడా బలోపేతం చేయకుండా మతతత్వ పార్టీ బిజెపితో దోస్తీ చేసి బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై చేస్తున్న దాడులకు మేము వ్యతిరేకిస్తున్నామని మండిపడ్డారు 30 సంవత్సరాల మాదిగ ఉద్యమకారులు అమరుల య్యారు అని వారి త్యాగ ఫలితంగానే సుప్రీంకోర్టు నుంచి అనుకూల తీర్పు వచ్చిందన్నారు వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత ను కల్పిస్తామంటూ పూర్తి మెజార్టీ ఉన్న సమయంలో బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆర్టికల్ 341 సవర ణ చేయకుండా కాలయాపన చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాల ను మోసం చేసిందని ఆరోపించారు వర్గీకరణ పోరాటం ఏ ఒక్కరు విజయం కాదని మాదిగ ఉద్యమకారుల విజయమని తెలియజేశారు

# ఇంటర్ అకాడమిక్, అడ్మిషన్ ల పై సమీక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను అకాడమిక్, అడ్మిషన్ల విషయమై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను ఈ నెల 20వ తేదీ వరకు ఇంకా తీసుకోవచ్చని తెలియజేశారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన పేద, బడుగు, మైనారిటీ, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థి, విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. 20వ తేదీ లోగా ప్రతి విద్యార్థి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల ఫోటో, సంతకాలను కూడా ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని, అవసరమైతే మరిన్ని పాఠ్యపుస్తకాలను ఇంటర్ బోర్డు నుండి తెప్పించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే కళాశాలలలో పచ్చదనం, పరిశుభ్రత, మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడంపై ప్రిన్సిపాల్ లు దృష్టి సారించాలని ఆదేశించారు. కళాశాలలలో విద్యార్థిని విద్యార్థుల కు ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఏ కళాశాలలో ర్యాగింగ్ జరగకూడదని ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే మత్తు పదార్థాలు, డ్రగ్స్, సెల్ ఫోన్ల వాడకం నిషేధించాలని వాటిపై తదితర సామాజిక మాధ్యమాలపై కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం కళాశాల కమిటీ లను ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం నిషేధం, ర్యాగింగ్ నిషేధం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో ఈ అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన కోరారు.

# భారత తపాలా సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**- తపాలా శాఖ పర్యవేక్షకులు సైదా నాయక్**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** భారత తపాలా శాఖ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా తపాలా శాఖ ద్వారా అందించబడే వివిధ రకాల స్కీమ్ లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు సైదా నాయక్ అన్నారు. మంగళవారం ఎర్రవల్లి మండలంలోని ధర్మవరం గ్రామంలో స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ( డీసీడీపీ ) కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళలకు, చిన్నపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు తపాలా శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు, గ్రామీణ తపాల జీవిత భీమా పథకాలు ఐపిపిబి బ్యాంకింగ్,ప్రమాద బీమా పాలసీల ద్వారా అందించబడే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మనోపాడు సబ్ పోస్ట్ మాస్టర్ రాంనాథ్ రెడ్డి. ఎం ఓ సుధాకర్ , మాజీ సర్పంచ్,మధు నాయుడు. మనోపాడు సబ్ పోస్ట్ ఆఫీస్ బీపీఎం ఏబీపీయం లు తపాలా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రినేత్రంతో నేరాల నియంత్రణ

**-భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు**

**-రంగాపురంలో సీసీ కెమెరాలపై ఏర్పాటుపై ప్రజలకు పోలీసుల అవగాహన**

**-సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన దాతలు**





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** త్రినేత్రంతో ప్రజలకు 24 గంటల పాటు రక్షణ కలుగుతుందని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి ఎస్ఐ బి అశోక్ నేతృత్వంలో ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డీఎస్పీ సంపత్ రావు ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను నియంత్రించవచ్చన్నారు. సీసీ కెమెరాలు లేని ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు వాటి ఉపయోగం, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి, నేర నియంత్రణలో వాటి యొక్క ప్రాముఖ్యత గురించి ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్ రావు ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణను కల్పించవచ్చని, నేరాలను అదుపులో ఉంచవచ్చని, ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తెలుసుకోవచ్చని, సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటల పాటు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా సబ్ డివిజన్ లో ఎన్నో కీలకమైన కేసులను ఛేదించడం జరిగిందన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. కాగా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు ముందుకు వచ్చి ఒక్క రోజే స్వచ్ఛందంగా 2 లక్షల రూపాయల విరాళాలు ఇచ్చినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. విరాళాలు ఇచ్చిన దాతలను డీఎస్పీ సంపత్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బల్గూరి తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి



**అక్షర విజేత కొండపాక :** ప్రభుత్వం అందించిన పట్టా సర్టిఫికెట్లకు పాసుబుక్కులు ఇవ్వాలని మంగళవారం రోజున తాసిల్దార్ దిలీప్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో కొండపాక మండల కేంద్రంలో ఉన్న సర్వే నంబర్లు182,184,185, 186,190,191,192,193 లలో గల సీలింగ్ భూమి లొ ఎస్ సి, బి సి ,ఎస్ టి కులాలకు చెందిన కొంతమంది గ్రామస్తులకు ప్రభుత్వం పట్టాదారు సర్టిఫికెట్లు అందజేశారు. దాధాపు 60 సంవత్సరాల నుంచి కబ్జాలో ఉండగా రెవెన్యూ రికార్డులలో మా పేర్లు నమోదు చేయలేదని, ఇప్పుడు అక్రమంగా అధికార పార్టీకి చెందిన కొందరి అండదండలతో కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసుకొని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ మీరు కాలిచేసి వెళ్లిపోవాలని బెదిరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారులు స్థానిక తహసిల్దార్, సిద్ధిపేట కలెక్టర్ కి వినతి పత్రం చేశారు. ఈ కార్యక్రంలో మొటం, సత్తయ్య, మోటం అంకూస్, సొప్పరి గణేష్, సొప్పరి రమేష్, చుండు బిక్షపతి లు పాల్గొన్నారు.

# పాముకాటుపై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత అదిలాబాద్ :** అదిలాబాద్ పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల మరియు ఏకలవ్య ఆదర్శ పాఠశాలల సెక్రటరీ కె .సీతా లక్ష్మి మరియు హెల్త్ కమాండ్ సెంటర్ హైదరాబాద్ ల ఆదేశాల మేరకు స్నేక్ బైట్ ఆవేర్నెస్ ప్రోగ్రాం వైస్ ప్రిన్సిపల్ గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలువురు సైన్స్ ఉపాధ్యాయులు రజిత, సృజన , చంద్రకాంత్, జహీద్ లు మాట్లాడుతూ భారతదేశం యొక్క పాములు దేశవ్యాప్తంగా దాదాపు 300 పాము జాతులు వివిధ ఆవాసాలలో నివసిస్తాయి, వీటిలో 60 కంటే ఎక్కువ విషపూరితమైనవి, 40ం తేలికపాటి విషపూరితమైనవి మరియు 180 విషరహితమైనవి. ఈ జాతులు నాలుగు కుటుంబాల క్రిందకు వస్తాయి – కొలుబ్రిడే, ఎలాపిడే, హైడ్రోఫిడే మరియు వైపెరిడే.దేశంలోని ప్రధాన నాలుగు విషపూరిత పాముల్లో కట్లపాము, నాగుపాము విషం నాడీ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. ఈ పాముల విషాన్ని న్యూరోటాక్సిక్ గా పిలుస్తాం. వైపర్ జాతికి చెందిన రక్తపింజర, చిన్నపింజర పాములు కరిస్తే, వాటి విషం నేరుగా రక్తంలో కలిసిపోయి, అంతర్గత రక్తస్రావానికి దారి తీస్తుంది. ఈ విషాన్ని హెమటోటాక్సిక్ అని పిలుస్తాం" అని వివరించారు.

"న్యూరోటాక్సిక్ నేరుగా నాడి వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. దీనివలన పక్షవాతం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. హెమటోటాక్సిక్ నేరుగా రక్తంలో కలిసిపోయి, అంతర్గత రక్తస్రావానికి దారి తీస్తుంది. పాముకాటు గురి అయినప్పుడు భయాందోళన గురికాకుండా వీలైనంత త్వరగా దగ్గర ఉన్న వారికి సమాచారం అందించాలి. ఒకవేళ భయాందోళన ఉరి కావడం వల్ల అంతర్గత నిరోధక శక్తి తగ్గి ఆ టాక్సిన్స్ శరీరమంతా పాకి ప్రాణనష్టం జరగవచ్చు కావున విద్యార్థులు మీ చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి రాత్రి వేళలో వెళ్లేటప్పుడు చెప్పులు వేసుకుని వెళ్లాలి. ఉపాధ్యాయుల,ఏఎన్ఎం సిస్టర్ల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా పాము కాటు నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ విద్యార్థులకు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ శ్రద్ధతో చదువు కొనసాగిస్తూ భవిష్యత్తులో మంచి స్థాయిని పొందాలని ఆకాంక్షించారు, ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి రామ్, రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, సురేష్, పనిందర్ గౌడ్, యోగేష్ దీక్షిత్ ,సతీష్, సంతోష్, ఒద్దేన, విద్యార్థులు బోధన బోధ నేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం

**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో 33 /11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణా నికి ఈనెల 20న మా ప్రియతమ నేత జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు చేతుల మీదుగా భూమి పూజ, శం కుస్థాపన చేయను న్నారు. సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని మంగళవారం నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయ ప్రదీప్, రవీందర్ రెడ్డి, మల్లయ్య ఆకాష్ తో పాటు ట్రాన్స్కో ఏడి పరిశీలించారు. సబ్ స్టేషన్ నిర్మాణ టెండర్ ప్రక్రియతో పాటు అగ్రిమెంట్ ఆలస్యం కారణంగా ట్రాన్స్ కో అదికారులు జాప్యం చేశారు. అసలు విషయం తెలుసుకోలేని ప్రతిపక్ష పార్టీ నేతల కండ్లు బైర్లు కమ్మి సబ్ స్టేషన్ నిర్మాణ పనులపై కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మలేరన్నారు.



# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ఇంఛార్జి అధనపు కలెక్టర్ శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి పురంధర్ కుమార్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు నూతన ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కలందర్ భాష



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎఫ్ఎసి నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ కలందర్ భాష మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు ఎం ఎ ఎల్ డి కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కలందర్ భాష ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం కళాశాలలో ఈవీఎంల కొరకు కూల్చిన గోడలను నిర్మించాల్సి ఉన్నందున సి పి డి సి మెంబర్ సాయి శ్యామ్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించారు. అందుకుగాను మంగళవారం ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 15 రోజుల్లో అన్ని పనులను పూర్తి చేసి విద్యార్థులకు, తరగతులకు ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని, ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ అధ్యాపకులు, లక్ష్మీ ప్రసాద్, పి సురేష్ బాబు, ఎం దేవుజ, బి జగన్మోహన్, ఎం వనిత, ఎం సమతా, శివకుమార్, రవికుమార్, మొదలగు అధ్యాపకులు, అధ్యాపకేతరులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే అఖండ భారత్ నిర్మాణం

**-హర్ ఘర్ తిరంగా యాత్ర బైక్ ర్యాలీలో మోరే రవీందర్ రెడ్డి..చెవ్వ శేషగిరి యాదవ్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మహనీయుల త్యాగ ఫలితమే అఖండ భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ లు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు వీరోచిత పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితమే మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిందని, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన అలాంటి మహనీయులను స్మరించు కొని..భారతీయులలో దేశభక్తిని పెంపొందించడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా బిజెపి నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించి..అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి..పూలమాల వేసి..ఘనంగా నివాళులర్పించిన అనంతరం సామూహికంగా వందేమాతర గీతాలాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రవీందర్ రెడ్డి, శేషగిరి యాదవ్ లు మాట్లాడారు. దేశంలోని పౌరులందరూ కులాల కతీతంగా, మతాలకతీతంగా ఐకమత్యంతో భారతదేశ అభివృద్ధికి కంకణ బద్ధులు కావాలని, మతాల కుంపటిలో చిచ్చు రగిల్చే కుహనా లౌకిక వాదుల కుట్రల బారి నుండి మన దేశాన్ని రక్షించుకునేందుకు..మనమంతా భారతదేశ అభ్యున్నతికి పాటుపడే వారి నాయకత్వాన్ని ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి రవీందర్, సామల మధుసూదన్ రెడ్డి, బత్తిని శ్రీధర్ గౌడ్, బండారి శ్రీనివాస్, సమ్మోజి భాస్కర్, రాస బిక్షపతి, రేపాల శ్రీనివాస్, తూముల సురేష్, శ్రీరామ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జి పులి వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, చిలుముల రాజేంద్రప్రసాద్, జలంధర్, బోయిని కుమారస్వామి, ఊరుకొండ ఓదెలు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేవీబీ పురంలో "హర్ ఘర్ తిరంగా"ర్యాలి

**-ప్రతి ఇంటిపై జాతీయ జెండా ప్రదర్శించాలి: భాజపా మండల అధ్యక్షులు పీ.ఎం శేఖర్**



**అక్షర విజేత కేవీబీ పురం :** తిరుపతి జిల్లా కేవీబీ పురం లో కోలాహలంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ ని మంగళవారం కేవీబీ పురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పి. ఎం శేఖర్ యాదవ్ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పి. ఎం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి సూచనలు మేరకు కేవీబీ పురం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ ని కనుల పండుగగా కేవీబీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే తహసిల్దార్ కార్యాలయం నుండి సాయిబాబా గుడి వరకు భారీ ఎత్తున బీజేపీ, కార్యకర్తలు, నాయకులు, పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ 77 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "హర్ ఘర్ తిరంగా" అంటే ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి, ప్రజల గుండెల్లో కలకాలం గుర్తుండిపోయేలా ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని దేశ ప్రధాని మోదీ గారు దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండాను ప్రదర్శించాలని, దానితో సెల్ఫీ దిగి, ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేయాలని ఆయన ప్రజలను ప్రోత్సహించారని తద్వారా దేశ ప్రజల్లో జాతీయ భావం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయలు వెంకటకృష్ణయ్య, ఉపాధ్యాయులు, బీజేపీ ప్రధాన కార్యదర్శులు వెంకటకృష్ణయ్య,బాబు యాదవ్,విద్యార్థులు పాల్కొనారు.

# నాయి బ్రాహ్మణ నూతన కమ్యూనిటీ కమిటీ భవనం కొరకు....





**అక్షర విజేత/మరికల్/ధన్వాడ, :** నారాయణపేట నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరపున మంగళవారం రోజు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు డి.కె అరుణమ్మ నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లాలోని నాయి బ్రాహ్మణ నూతన కమ్యూనిటీ కమిటీ భవనం కొరకునాయి బ్రాహ్మణ సోదరులు సంఘం తరపున వారికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగళి సంఘం అధ్యక్షులు బందెంపల్లి నరసిం హులు,జిల్లా అధ్యక్షుడు అశ్విని,అశోక్ కుమార్,జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గోపాల్, మరికల్ మండల అధ్యక్షుడు రాఘవేంద్ర, నారాయణపేట పట్టణ నూతన అధ్యక్షుడు రవికుమార్ ,ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ గారు ఆంజనేయులు నరసింహ సింగారం మరికల్ మండల సహాయ కోశాధికారి వేణుగోపాల్, మరియు మంగలి రఘు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెండింగు పనులు తొందరగా పూర్తి చేయాలి



**అక్షర విజేత కొండపాక :** కొండపాకలో పెండింగ్లో ఉన్న పనులతో పాటు చేపట్టిన రోడ్డు వెడల్పు పనులలో భాగంగా నిర్మిస్తున్న రోడ్డు పనులు నిలిచిపోయాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు. కొండపాకలో మంగళవారం పలు సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలాగే గ్రామంలోని పలు ప్రాంతాలకు తాగునీరు సరిగా సరఫరా కావడం లేదని సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం యువతకు చాలా అవసరం

**-తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం**

**- నగర మేయర్ దండూ నీతూ కిరణ్.**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్వాతంత్ర్య పోరాటాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరమని నగర మేయర్ దండూ నీతూ కిరణ్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్ ను నిజామాబాద్ మున్సిపాలిటీ మేయర్ నీతు కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరం అన్నారు. ఈ ఎగ్జిబిషన్ను సందర్శించి, ప్రేరణ పొంది, దేశ సేవకు తమను తాము తిరిగి అంకితం చేసుకోవాలని నేను యువతను కోరుతున్నాను అన్నారు. ప్రముఖ తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ప్రదర్శనను ఏర్పాటు చేయడంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని అభినందిస్తూ, మన పూర్వీకులు ఈ రోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను ఇది తరువాతి తరానికి నేర్పుతుంది అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా నేటి యువతకు నాటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, సాగించిన పోరాటాలు తెలుస్తాయని అన్నారు. స్వాత్రంత్ర్య పోరాటం పాల్గొన్న మహనీయులను, స్మరించుకోవడానికి, యోధుల త్యాగాలను యువతకు తెలియజేసేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. అలాగే అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సాధనకు మన పూర్వీకులు చేసిన కృషిని, చేసిన త్యాగాలను స్మరించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనను సందర్శించాలని పిలుపునిచ్చారు. అనంతరం సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మానాయక్ మాట్లాడుతూ విదేశీ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు తెలిపే సుమారు 30కి పైగా చిత్రాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పింగళి వెంకయ్య, కుమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, సురవరం ప్రతాపరెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ తదితర స్వాతంత్ర సమరయోధల పాత్రలను తెలిపే విషయాలను, చిత్రాలను ఈ ఎక్సిబిషన్ లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ 14వ తేదీ వరకు కొనసాగుతుంది. ప్రముఖ తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ)ని నిజామాబాద్ మున్సిపాలిటీ మేయర్ నీతూ కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్, జిల్లా అధికారులు అభినందించారు.

**బహుమతులు ప్రధానం...**

ప్రముఖ తెలుగు స్వాతంత్ర సమరయోధులు ఫోటో ఎగ్జిబిషన్ పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి ఎస్.కె రసూల్ బీ, జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, ఆకాశవాణి ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, అధ్యాపకులు, ఎన్ సీసీ క్యాడేట్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి

**-పుట్టిన ప్రాంతం, కన్న తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలి**

**-కష్టంగా కాదు..ఇష్టంగా చదవాలి**

**-చదువుకున్న కాలేజీకి అతిథిగా రావాలి**

**-సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి. లక్ష్మీనారాయణ**

**-విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకం**

**-మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**-ఘనంగా మోషన్ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలు**






**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో మోషన్ జూనియర్ కాలేజ్ ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. సెలబ్రేషన్స్ కు ముఖ్యఅతిథిగా సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్

వి. వి.లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి మంచి కళాశాలలో జాయిన్ చేయిస్తారని, దాన్ని విద్యార్థులు గుర్తుంచుకొని ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ..మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు అనేక సాధనాలు మనకు అందుబాటులో ఉన్నాయని వాటిలో ముఖ్యంగా మొబైల్ దానిని విద్యార్థులు రెండు సంవత్సరాలు పక్కకు పెట్టాలని సూచించారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతూ..ఇంతకు ముందు కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు తాము నేర్చుకునే దానిని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని, ఇష్టంగా నేర్చుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందన్నారు. టైం అనేది చాలా ముఖ్యమైనదని, ఏదైనా విషయంపైన పదివేల గంటలు శ్రద్ధ పెట్టగలిగితే దానిని సాధించడం చాలా సులువు అవుతుంది. కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలలో 10,000 గంటలు తమ లక్ష్యం కోసం పనిచేసేలా కృషి చేయాలన్నారు. స్నేహితులను ఎన్నుకోవడంలో కూడా మంచి స్నేహితులను ఎంచుకోవాలని, ఎవరివల్ల అయితే మన విలువ పెరుగుతుందో..వారిని ఎంచుకొని పరీక్షలను పండుగలాగా చూడాలే గాని.. పరీక్షలంటే భయపడకుండా ఇష్టంగా సెలబ్రేట్ చేసుకునే విధంగా ఉండాలన్నారు. నిద్ర అనేది విద్యార్థులకు చాలా ముఖ్యం కనీసం ఏడు గంటలైనా నిద్రపోవాలని, రోజులో అరగంటైనా ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయడం వల్ల శరీరం మెదడు రెండు ఉత్తేజపరిచి ఉత్సాహంగా మారుతామన్నారు. ఎప్పుడూ విద్యార్థుల మార్కులను అందరి ముందు డిస్ ప్లే చేయకుండా వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడాలని అధ్యాపకులకు సూచించారు. మనం పుట్టిన ప్రాంతం..మనల్ని కన్న తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగి మనం చదువుకున్న కళాశాలకే ముఖ్యఅతిథిగా హాజరయ్యే విధంగా మారాలన్నారు. మన సంతకం ఆటోగ్రాఫ్ గా మారేలా కృషి చేయాలన్నారు. కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ..ఈ రెండు సంవత్సరాలు ఎవరైతే కష్టపడతారో వారు విజయం సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకొని జీవితాంతం చాలా ఆనందంగా గడుపుతారని..ఎవరైతే ఈ రెండు సంవత్సరాలు ఎంజాయ్ చేస్తారో వారు జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని, అందుకోసం ఈ రెండు సంవత్సరాలు విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్స్ చిర్ర గణేష్, శరత్, పేరుమాండ్ల అనిల్, కాలేజీ కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, సాహిల్ కత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దమన్, అవినాష్, సురేందర్, కాలేజీ సిబ్బంది మురళి, రమేష్, సాగర్, రాజు, శశి, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప, మమత తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో గ్రామ పంచాయితీ ఎన్నికలు

-సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో ఎన్నికలు...? -ఏర్పాట్లు చేస్తున్న అధికారులు




**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** త్వరలో ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలకు నగారా మొగనుంది. ఈ మెరకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం ప్రక్రియ మొదలు పెట్టగా, జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులు గ్రామ పంచాయితీ ఎన్నికలకు సమయత్తం అవుతునే సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలోనే గ్రామ పంచాయితీ సర్పంచ్ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం రాష్ట్ర ఉన్నతాధికారులు, బీసీ కమిషన్, రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమీక్షించారు. ఎన్నికలకు సంబంధించి నిర్వహణ, ఓటర్ల జాబితాను ఆగస్టు నెలలో సిద్ధం చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మొదట క్షేత్రస్థాయిలో శిక్షణ అందించేందుకు గాను ఆగస్టులో జిల్లాల వారీగా ఐదుగురు చొప్పున డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చేందుకు తేదీ ఖరారు చేశారు. ఉమ్మడి జిల్లాలో 1056 గ్రామ పంచాయితీలు ఉండగా నిజామాబాద్ జిల్లాలో 530, కామారెడ్డి జిల్లాలో 526 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయితీ ఎన్నికలకు సిద్ధం కావాలని, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ దే విజయం అంటూ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీంతో దాదాపు సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదటగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించిన తర్వాత ప్రాదేశిక ఎన్నికలు (జెడ్పిటిసి, ఎంపిటిసి) నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలై ఏడు నెలలు అవుతోంది. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తోంది. పారిశుద్ధం పడకేసింది. గ్రామాల నిర్వహణ భాద్యతలు అధికారులకు సాధ్యం కావడం లేదు. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో తీవ్ర సమస్యలు తలెత్తాయి. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ఫిర్యాదులు చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందుకలకు గురవుతున్నారు. అందుకని మొదట గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసి తర్వాత మరో రెండు నెలల వ్యవధిలో ప్రాదేశిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

### -రిజర్వేషన్లపై నెలకొన్న ఉత్కంఠ

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రధానంగా రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. గత ఎన్నికలకు ముందు రిజర్వేషన్లు రెండు పర్యాయాలు మారబోవని, పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ వర్తిస్తుందని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ అదే పాత రిజర్వేషన్లను కొనసాగిస్తుందా? లేక రిజర్వేషన్లను మారుస్తారా? అనే ఉత్కంఠ నెలకొంది. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై స్పష్టత వస్తుందని భావించినప్పటికీ, ఇప్పటివరకు అసెంబ్లీలో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ఎలాంటి ప్రకటన ప్రభుత్వం నుంచి రాలేదు. ఇదిలా ఉంటే బిసి కులగనన చేపట్టాలని ఆదేశించినప్పటికి గడువులోగా బీసీ కులగణన జరగడం సాధ్యపడేటట్లు లేదు. బిసి కులాగణన ఆధారంగా రిజర్వేషన్ల ఖరారు చేసే అవకాశాలు కనిపించడం లేదు. అయితే పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తారా? లేక కొత్తగా రిజర్వేషన్లను మారుస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

### -గ్రామాల్లో ఆశావహుల సందడి

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ షురూ కావడంతో గ్రామాల్లో ఆశావహుల సందడి మొదలయ్యింది. గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం జనవరిలో ముగియడంతోనే సర్పంచ్ పదవిపై ఆశలు పెట్టుకున్న అనేకమంది ఆశావహులు గ్రామాల్లో పోటీకి సిద్ధమైనట్లు ప్రచారం చేసుకున్నారు. కొన్ని నెలలుగా ఆశావహులు గ్రామాల్లో మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా ఉంటాయని భావించి తాను లేదా తన భార్యను రంగంలోకి దింపేందుకు కొందరు ఇప్పటికే సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో గ్రామాల్లో పంచాయతీ సమరానికి ఆశావహులు సమాయత్తమవుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీల్లో పోటీ జోరుగా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఆశావహుల సంఖ్య పెరిగిపోయింది. ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రధాన మూడు పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పంచాయతీ సమరంలో తమ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఈసారి పంచాయతీ సమరం వాడివేడిగా జరగనుంది.

### -ఏర్పాట్లపై అధికారుల కసరత్తు

ఎన్నికలపై సచివాలయంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గ్రామాల, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆగస్టులోనే చేపట్టాలని సూచించారు. దీంతో జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ అందించేందుకు జిల్లా నుంచి ఐదుగురు మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి పంపాలని కలెక్టర్లకు, ఎన్నికల కమిషన్ ఇటీవల ఆదేశాలను జారీ చేసింది. ఆగస్టు 2న, 8న హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గతంతో పోలిస్తే ఈసారి గ్రామపంచా యతీల, వార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లపై కసరత్తు మొదలైంది. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో 1056 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో నిజామాబాద్ జిల్లాలో 530, కామారెడ్డి జిల్లాలో 526 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొదట గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. వివరాలను ఎన్నికల కమిషన్ కు పంపించిన తర్వాత రిజర్వేషన్ల పై స్పష్టత రానుంది. దీంతోపాటు బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, పోలింగ్ కేంద్రాలు తదితర వాటిపై అధికారులు కసరత్తు చేయనున్నారు.

# అప్పుల పాలవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** మధ్యాహ్న భోజనం పెట్టడం కోసం పిల్లల ఆకలి చూడలేక మధ్యాహ్న భోజన సిబ్బంది వారి ఆకలి తీర్చి వారు మాత్రం అప్పుల పాలవుతున్నారు.ప్రజా పాలనలో ఇదేనా ఆడబిడ్డల కడుపులు కొట్టడం. ప్రజా పాలన చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితులు, వాళ్ళు ఏ విధంగా తెచ్చి పిల్లలకు అన్నం వండి పెడుతున్నారో ప్రభుత్వానికి తెలియదా, ఒక్కొక్క విద్యార్థి పై పెట్టే ఖర్చు వారికి ఏం సరిపోతుందని, ఆ ఖర్చులో బయట సరుకులు కూడా రావని, ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఉదాహరణకు ఒక గుడ్డు బయట ఆరు రూపాయలు ఉంటే ప్రభుత్వం ఇచ్చే ధర ఐదు రూపాయలుగా ఉంటుంది. మరి ఆ ఒక్క రూపాయి కూడా మధ్యాహ్న భోజన కార్మికులే భరిస్తున్నారు.రేట్లు పెరిగినప్పుడు ప్రభుత్వం కూడా ఒక విద్యార్థి పై ఖర్చును కూడా పెంచాలన్నారు. పెట్టే ఖర్చు పెంచకపోగా,వారికి రావాల్సిన నెల నెల బిల్లులు కూడా సకాలంలో అందడం లేక వారు తెచ్చిన అప్పులతో సతమతం అవుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే మధ్యాహ్నం భోజ కార్మికులకు పదివేల రూపాయలు వేతనం చెల్లిస్తామని చెప్పారు. దానిని అమలు చేయాలని



డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం జరిగే వరకూ తాము పోరాడుతామని, ప్రభుత్వం వీరికి తగిన న్యాయం జరగకపోతే సమ్మెలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్న గౌడ్ మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ లో మొబైల్ ఫోన్ల చోరీ, సి ఇ ఐఆర్ ఆధారంగా గుర్తించిన ధరూర్ పోలీస్ లు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** శనివారం వచ్చిందంటే చాలు మార్కెట్ లో వరుసగా సెల్ పోన్ల దొంగతనాలు ఎక్కువ అవ్వడంతో ధరూర్ పోలీసులు గస్తీని పెంచారు.అంతే కాకుండా చోరికి గురైన మొబైల్ ఫోన్ల ను "సి ఇ ఐ ఆర్ " ద్వారా గుర్తించి భాదితులు అయిన "గురుదొట్ల గ్రామానికి చెందిన కొంకణి రాములు , నాసన్ పల్లి గ్రామానికి చెందిన మొగిలి నర్సింలు మరియు వికారాబాద్ మండలం మదన్ పల్లి గ్రామానికి చెందిన శేషికల రెడ్డి లను పిలిపించి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.మార్కెట్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని ధరూర్ "ఎస్ ఐ" వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ చొరవతో ఆదరణ సేవా ఫౌండేషన్ కు సరుకుల వితరణ



**అక్షర విజేత, మధిర :** ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహరిణి తమ ఫౌండేషన్ కి సరుకుల కొరత ఉన్నదని, మీ ద్వారా ఫౌండేషన్ కి సరుకులు అందించే ఏర్పాటు చేయగలరని ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ కి తెలియపరచగా శ్రీనివాస్ చొరవ తీసుకుని తనకు ఆత్మీయులైన నూరుద్దీన్ కు తెలియపరచగా నూరుద్దీన్ వారి శ్రీమతి తో కలిసి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్, విశ్రాంతి ఉపాధ్యాయుడు కోట జయరాజు మరియు ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి పాల్గొన్నారు.

# బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కొర్రి అశోక్



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా మరియు మద్నూర్ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గా కొర్రి అశోక్ ను నియమిస్తున్నట్లు ఉన్నత విద్య శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీంతో నేడు ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా కళాశాల సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కు,జేడి,ఆర్జెడికి మరియు ఏజీవో కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగులను రిలీవ్ చేసిన ఏపీ సర్కారు



**అక్షర విజేత తెలంగాణ :** తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను ఏపీ ప్రభుత్వం మంగళవారం రిలీవ్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన ఉద్యోగులను తిరిగి వారి స్వరాష్ట్రానికి పంపేలా ఉత్తర్వులు ఇచ్చింది. మొత్తం 122 మంది తెలంగాణా స్థానికత కలిగిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. తెలంగాణా ప్రభుత్వం నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు 122 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను తెలంగాణకు రిలీవ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం వేర్వేరు విభాగాల్లో పనిచేస్తున్న తెలంగాణ స్థానికత కలిగిన ఉద్యోగులను రిలీవ్ చేసే ముందు వారి నుంచి అంగీకారం తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణకు రిలీవ్ అవుతున్న ఉద్యోగులు తమ కేడర్‌లోని చివరి ర్యాంక్‌లో మాత్రమే చేరుతారని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# పట్టణంలోని 20 లక్షలతో వార్డ్ నెంబర్34 డ్వాక్రా భవనం,ఆరోగ్య కేంద్రంకు నిధులు మంజూరు

**-ప్రొసిడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**-ఎమ్మెల్యేకు కౌన్సిలర్ సాంబూరు సోమ శేఖర్ కృతజ్ఞతలు**



**అక్షరవిజేత,తాండూరు:** తాండూరు మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 34వ ఘనాపూర్ వార్డులో నూతన డ్వాక్రా భవనం, ఆరోగ్య కేంద్రంకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది మంగళవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇందుకు సంబంధించిన ప్రొసిడింగ్స్ ను అందజేశారు. డ్వాక్రా భవం, ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.20లక్షలు మంజూరు. చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా వార్డు కౌన్సిలర్, టీజేఎస్ ఫ్లోర్ లీడర్ సాంబూరు సోమశేఖర్ ప్రొసిడింగ్స్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి సాంబూరు సోమశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, కౌన్సిలర్ వెంకన్న గౌడ్, బోయరవి నాయకులు తదితరులు ఉన్నారు

# వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేన కార్యవర్గ సమావేశం



**అక్షర విజేత పరిగి న్యూస్ ఇంచార్జ్ :** ఈరోజు వికారాబాద్ జిల్లాలో సేవాలాల్ సేన కార్యవర్గ సమావేశం జిల్లా సేవాలాల్ సేన కన్వీనర్ జాటోవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు నూతన జిల్లా అధ్యక్షుడిగా మరియు తాలూకా మరియు మండల అధ్యక్షులు ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేశారు.గతంలో వికారాబాద్ జిల్లాలో సేవాలాల్ సేన కార్యక్రమాలు ఎన్నో ఏర్పాటు చేయడం జరిగింది తాండాలలో త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయడం జరిగింది నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరిగింది ఇట్లా పలు సమస్యలకు పరిష్కారం కావడం జరిగింది ముందు జిల్లా సేవాలాల్ సేన కార్యవర్గం జిల్లా అధ్యక్షులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే అధ్యక్షుడు అదేవిధంగా పనిచేసి గ్రామస్తులకు సమస్యలు ఉన్న దగ్గర ముందుండి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు రాబోయే రోజుల్లో రాజ్యాధికారం సాధించడం మన లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం ఈ నెల 18 తారీఖు ఆదివారం నాడు పరిగి పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి అధిక సంఖ్యలో సేవాలాల్ సేన సభ్యులు పాల్గొని తెలియపరుస్తూ ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు హరినాథ్ నాయక్, రాజు నాయక్,మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవి నాయక్, వైస్ ఎంపీపీ మాజీ మాజీ సర్పంచులు రవి నాయక్, ఎంపీటీసీలు,వికారాబాద్ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ గోపాల్ నాయక్, చందర్ నాయక్,గోపాల్ నాయక్,సురేష్ నాయక్, కొడంగల్ నెహ్రూ నాయక్ వివిధ మండలాల సేవాలాల్ సేన కుటుంబ సభ్యులు,ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు

**-పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు**





**అక్షర విజేత నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు పెరిగినవి రోడ్డుపై తరచూ తిరుగు వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నవి అని పలువురు తెలియజేశారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ అధికారులకుఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని పలువురు పేర్కొన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కలను తొలగించాలని చెప్పిన అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్ధమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మాగి రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలి

**-అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలని అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం వికారాబాద్ మండల పరిధిలోని చెంచు పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, షూట్స్ , చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన వారు పిల్లల చదువులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానివేయడం జరుగుతుందని ,అలాంటి పిల్లలను గుర్తించి , మోటివేషన్ చేసి తిరిగి బడులకు ప్రతిరోజు వెళ్లే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక వలస కూలి , భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు, లేబర్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని లబ్ధి పొందాలి అంటే ఈ శ్రమ్ కార్డు ,లేబర్ కార్డు తప్పనిసరి అవసరమని తెలిపారు.

పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి యోజనలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భీమయ్య , అంకిత ఫౌండేషన్ వికారాబాద్ మండల కోఆర్డినేటర్ బి సంజీవరావు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళలు , యువజన సంఘాల ప్రతినిధులు ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాల విద్యార్థులకు ఈ నెల 16 నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు నిర్వహించాలి

**-స్థానిక ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**




**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** వసతి గృహాల విద్యార్థులకు ఈనెల 16 నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలను, గంజిపేట బీసీ వసతిగృహన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వసతి గృహాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ఈనెల 16 నుండి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలన్నారు. వసతి గృహాలలో చదువుతున్న 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు చదివించి వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం ప్రతిరోజు మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా వంట గదులను, భోజనశాలలను, మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరుగుదొడ్లను, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులందరినీ ఒకే దగ్గర కాకుండా తరగతుల వారిగా విభజించి విడివిడిగా ఉండేలా చూడాలన్నారు. వసతి గృహాలకు అవసరమైన తలుపులు, కిటికీల మరమ్మతు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు స్థానిక ప్రియదర్శిని మహిళ డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. గత ఎన్నికలలో భాగంగా ఎన్నికల అవసరాలకు కళాశాలలో అవసరంమేరకు నిర్మూలించిన గోడలను వెంటనే పున:నిర్మించాలని సంబంధిత



ఇంజనీరింగ్ అధికారాలను ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి పనులను వచ్చే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ భాష, కళాశాల కమిటీ సభ్యులు సాయి శ్యామ్ రెడ్డి కలెక్టర్ తో మాట్లాడుతూ...కళాశాల కోసం వసతి గృహంతో పాటు ఒక లైబ్రరీ, బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ ప్రగతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారులు బి. సరోజ, పంచాయతీరాజ్ ఈ ఈ దామోదర్ రావు, హాస్టల్ వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత

**-హర్ ఘర్ తిరంగా-వందేమాతరం -జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యతని అన్నారు కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్,తలకొండపల్లి తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్..భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశం వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సందర్బంగా తన ఇంటిపై ఎగురవేసి,స్వాతంత్ర సమరయోధులను స్మరిస్తూ గౌరవ వందనం చేయడం జరిగింది.ఈ సందర్బంగా మాట్లాడుతూ,,,ప్రతి ఇంటిపై త్రివర్ణ



పతాకం ఎగురవేసి స్వాతంత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందామని కోరారు.మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు,కల్వకుర్తి నియోజకవర్గం పోరాట నాయకులు తల్లోజు ఆచారి పిలుపు మేరకు యువకులు,యువజన సంఘాలు,ప్రజలు,స్వచ్ఛందంగా ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ఎకరావేసి స్వాసంత్ర సమర యోధులను స్మరించుకోవాలని పిలుపుచ్చారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com